ప్రజాశక్తి
బుధవారం 27 సెప్టెంబరు 2023 | 5 | శ్రీకాకుళం

30న జెఐసి స్పోర్ట్స్ సర్వసభ్య సమావేశం

శ్రీకాకుళం : ప్రభుత్వ ఉద్యోగుల సహకార (జెఐసి) స్పోర్ట్స్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 30వ తేదీన నిర్వహించనున్నట్లు జెఐసి అధ్యక్షులు బి.మల్లిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 సంవత్సరానికి సంబంధించిన తొలి సమావేశం శ్రీకాకుళం నగరంలోని చిన్న బొందిలీపురంలో ఆరోజు ఉదయం పది గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సమావేశానికి మహాజన సభ్యులందరూ హాజరు కావాలని కోరారు.

నేడు అరసవల్లి పాలకమండలి సమావేశం

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో పాలకమండలి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ వి.హరి సూర్యప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

ఎచ్చెర్ల నియోజకవర్గం వైసిపిలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇంతింతై వటుడింతై అన్నట్లు నియోజకవర్గంలో ఒక మండలానికి పరిమితమైన అసమ్మతి క్రమేణా అన్ని మండలాలకూ విస్తరించింది. ఎచ్చెర్ల నుంచి ప్రారంభమై తాజాగా జి.సిగడాం వరకు పాకింది. ఇటీవల మండలానికి చెందిన పలువురు నాయకులు జి.సిగడాంలో 'జగనన్న ముద్దు-ఎమ్మెల్యే కిరణ్ వద్దు' అంటూ నినాదాలు చేశారు. ఇందులో ఎమ్మెల్యే కిరణ్ స్వయంకృతాపరాధమూ ఉంది. ఒంటెద్దుపోకడలు, కేడర్‌ను లెక్క చేయకపోవడం వంటి కారణాలతో ఒక్కొక్కరూ దూరమవుతున్నారు. ఇదే అవకాశంగా భావించిన విజయనగరం జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) రంగంలోకి దిగి పావులు కదుపుతున్నట్లు తెలిసింది. 2024లో జరిగే ఎన్నికల్లో ఇక్కడ నుంచే పోటీ చేస్తారంటూ కిరణ్ వ్యతిరేక వర్గీయులు ప్రచారం సాగిస్తున్నారు.

చిన్న శ్రీను చిచ్చు

- ఎమ్మెల్యే కిరణ్‌పై ఒక్కొక్కరుగా తిరుగుబాటు
- ఎచ్చెర్లలో తీవ్రమవుతున్న అసమ్మతి పోరు
- ఆజ్యం పోస్తున్న పొరుగు జిల్లా నేత
- ఎచ్చెర్ల నుంచి పోటీకి బొత్స కుటుంబం పావులు

చిన్న శ్రీను



కిరణ్ కుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ రెండేళ్ళుగా తీవ్ర అసంతృప్తిని ఎదుర్కొంటున్నారు. విజయనగరం జిల్లా జెడ్‌పి చైర్మన్ చిన్న శ్రీను పుట్టినరోజు సందర్భంగా ఈనెల ఐదో తేదీన నియోజకవర్గంలో పలుచోట్ల కట్టిన ఫ్లెక్సీలు ఎక్కడికక్కడ చించివేయడం ఉద్రిక్తతలకు దారితీసింది. ఇది ఎమ్మెల్యే అనుచరుల పనేనంటూ అసమ్మతి గ్రూపు నాయకులు ఆరోపిస్తున్నారు. మరుసటి రోజు ఎమ్మెల్యేను వ్యతిరేకిస్తున్న కొందరు నాయకులు చిన్న శ్రీనును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చాలారోజుల నుంచి ఆయన్ను నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని కోరుతున్నట్లు తెలిసింది. కాగల కార్యం గంధర్వులే తీర్చినట్లు ఎచ్చెర్ల నియోజకవర్గంపై కన్నేసిన బొత్స కుటుంబీకులకు నియోజకవర్గంలో నెలకొన్న ప్రస్తుత పరిణామాలు కలిసొస్తున్నాయి. గ్రూపు పోరును తమకు అనుకూలంగా మార్చుకుని ఎచ్చెర్లలో అడుగు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు ఇక్కడ నాయకులు కూడా ఎచ్చెర్ల నుంచి పోటీ చేయాలని కోరుతున్నట్లు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో చిన్న శ్రీనుకే టిక్కెట్ వస్తుందంటూ ప్రచారం సైతం మొదలుపెట్టారు.

స్వయంకృతాపరాధమా?, తప్పించే ప్రయత్నమా?

ఎచ్చెర్ల నియోజకవర్గంలో అసంతృప్తి బీజాలు పడడానికి ఎమ్మెల్యే కిరణ్ కుమార్ స్వయంకృతాపరాధమేనన్న చర్చ ప్రధానంగా సాగుతోంది. ఒంటెత్తు పోకడలు, కేడర్‌ను విస్మరించడం వంటి కారణాలతో రోజుకురోజుకూ అసంతృప్తిని మూటగట్టుకున్నారు. 2019 ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం పని చేసిన వారంతా ఇప్పుడు ఒక్కొక్కరూ దూరం అవుతున్నారు. అసమ్మతి నాయకులను బుజ్జగించి, నియోజకవర్గంలో పార్టీ గెలుపునకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ మౌనం వహించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఎమ్మెల్యే కిరణ్ కుమార్‌ను ఎచ్చెర్ల నుంచి తప్పించడం ద్వారా తన కుటుంబానికి మార్గం సుగమం చేయాలనే ఉద్దేశంతో అసమ్మతి విషయంలో ఆయన చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే చర్చ నియోజకవర్గంలో సాగుతోంది.

కుటుంబసభ్యులే తిరుగుబావుటా

వచ్చే ఎన్నికల్లో ఇక్కడి అభ్యర్థి మారుస్తారన్న చర్చతో అప్పటివరకు నమ్మిన బంటుల్లా ఉన్న ఎమ్మెల్యే బావమరిది పిన్నింటి సాయి, మేనల్లుడు నాని సైతం ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా గ్రూపులు నడుపుతున్నారు. అదీగాక ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో తామూ ఉన్నామని గతంలో ప్రచారం చేసుకుంటూ ఎమ్మెల్యేపై తిరుగుబావుటా ఎగురవేశారు. తన సొంత కుటుంబసభ్యులు ముఖ్యంగా పిన్నింటి సాయిని నమ్మి నియోజకవర్గ బాధ్యతలను అప్పగిస్తే తమ నాయకుడికే వెన్నుపోటు పొడిచారంటూ ఎమ్మెల్యే అనుచరులు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోతున్నారు.

నిస్సహాయ స్థితిలో వైసిపి నాయకత్వం

ఎచ్చెర్ల వైసిపిలో గ్రూపుల పోరు రచ్చకెక్కుతున్నా వైసిపి జిల్లా నాయకత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంది. పార్టీ వ్యతిరేకంగా పనిచేసే వారిపై చర్యలు తీసుకుంటామంటూ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒకట్రెండు సార్లు హెచ్చరించడం మినహా ఎవరినీ ఏమీ అనలేకపోయారు. విజయనగరం జెడ్‌పి చైర్మన్ చిన్న శ్రీను వర్గీయులకు నాయకులు మద్దతు పలుకుతుండడంతో ఏమీ చేయలేకపోయారనే చర్చ నడుస్తోంది.

రాబోయే కాలంలో గ్రూపుల మరింత పెరిగి అసలుకే ఎసరు పెట్టేలా ఉందని శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. వైసిపిలో అసమ్మతి టిడిపికి ఉపయోగపడేలా ఉందనే చర్చ సైతం నియోజకవర్గంలో నడుస్తోంది.

తేజేశ్వరరావును గృహ నిర్బంధం చేసిన పోలీసులు

ఆగని అక్రమ నిర్బంధాలు

- అంగన్వాడీల నిరసనకు హాజరు కాకుండా సిపిఎం, సిఐటియు నాయకుల ముందస్తు అరెస్టులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, పలాస

అంగన్వాడీల చలో విజయవాడ నేపథ్యంలో రెండు రోజులుగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులను ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేసిన పోలీసులు మూడో రోజు మంగళవారం కూడా కొనసాగించారు. అంగన్వాడీ వర్కర్స్‌పై పోలీసుల నిర్బంధానికి నిరసనగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునివ్వడంతో, ఆ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు నాయకులను గృహ నిర్బంధాలు చేశారు. శ్రీకాకుళం నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలిపేందుకు బయలుదేరిన సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, కె.సూరయ్య, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కె నాగమణి, ఆదిలక్ష్మి, పలాసలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతిని గృహ నిర్బంధం చేశారు. ఉదయం ఆరు గంటలకే పోలీసులు వారి ఇళ్లకు చేరుకుని హౌస్ అరెస్టు చేశారు.

ప్రజాస్వామ్య హక్కులపై ప్రభుత్వం దాడి

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు విమర్శించారు. అంగన్వాడీలపై నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేదని హెచ్చరించారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై సాగిస్తున్న నిర్బంధానికి స్వస్తి పలికి, న్యాయసమ్మతమైన సమస్యలను పరిష్కరించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.కళ్యాణి డిమాండ్ చేశారు. అంగన్వాడీలపై నిర్బంధానికి నిరసనగా నగరంలోని హెచ్.బి కాలనీ కూడలి వద్ద అంగన్వాడీలు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలా కాలంగా తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినా, పలురూపాల్లో ఆందోళనలు చేసిన ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. అంగన్వాడీలకు తెలంగాణ కంటే అదనంగా రూ.వెయ్యి వేతనం ఇస్తామని సిఎం ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయడం లేదన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రకరకాల యాప్‌లు తెచ్చి అంగన్వాడీలపై పనిభారం పెంచారని ఆవేదన వ్యక్తం చేసారు. అంగన్వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.ఐదు లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని కోరారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ఉద్యోగోన్నతుల్లో రాజకీయ జోక్యం అరికట్టాలని కోరారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.రాజేశ్వరి, కె.ప్రమీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

'థర్మల్' కేసులు ఎత్తివేయాలి

స్పీకర్‌ను కోరిన పిపిఎస్, మత్స్యకార నాయకులు

సోంపేట : థర్మల్ వ్యతిరేక ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని పర్యావరణ పరిరక్షణ సమితి, మత్స్యకార ఐక్యవేదిక సభ్యులు శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను కోరారు. మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ఆధ్వర్యాన పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ వై.కృష్ణమూర్తి, టి.రామారావు, మత్స్యకార ఐక్యవేదిక నాయకులు సత్యరాజ్ అమరావతిలోని సెక్రటేరియట్‌లో స్పీకర్‌ను మంగళవారం కలిశారు. ఎన్‌సిసి థర్మల్‌ప్లాంట్ వ్యతిరేక ఉద్యమంలో పోలీసులు 725 మందిపై కేసులు నమోదు చేశారని తెలిపారు. కేసుల్లో విద్యార్థులు, యువత ఎక్కువగా ఉన్నారని, కేసుల కారణంగా వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసులు ఎత్తివేసి వారి భవిష్యత్‌కు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సోంపేటలోని బీలలో బహుళజాతి పరిశ్రమలు నిర్మించాలంటూ అప్పటి టిడిపి ప్రభుత్వం ఇచ్చిన 329 జిఒను సైతం రద్దు చేయాలని కోరారు. థర్మల్ విద్యుత్కేంద్రం కోసం ఎన్‌సిసి కంపెనీకి కేటాయించిన భూముల్లో చేపల చెరువులు ఏర్పాటు చేశారని చెప్పారు. ఆ గట్లు తొలగించాలని ఆర్‌డిఒ ఆదేశించినా నేటికీ తొలగించలేదన్నారు. వాటిని వెంటనే తొలగించాలని కోరారు.

రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

త్వరితగతిన భూ రీ సర్వే

కోటబొమ్మాళి : సమగ్ర భూ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించిన ఆయన రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003కు ముందు డి-పట్టా భూములు పొందిన వారికి హక్కు పత్రాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుతం చేపడుతున్న భూ సర్వే ద్వారా వాస్తవ సాగు రైతులకు భూ హక్కులు సంక్రమించేలా పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నట్లు చెప్పారు. వ్యాబ్‌లో సమస్యల కారణంగా కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ఆలస్యమైనా వాటినీ పూర్తి చేస్తామన్నారు. మండలంలో 43 రెవెన్యూ గ్రామాలు ఉండగా, ఇప్పటికే 13 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ హక్కు పత్రాలను అందజేసినట్లు వివరించారు. మిగిలిన 30 గ్రామాలలో ప్రస్తుతం ఏడు గ్రామాల్లో రీ సర్వే చేపడుతున్నామన్నారు. నెట్ సమస్యల వల్ల 27 గ్రామాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటివనీ త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సమావేశంలో తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ, సిఎస్‌డిటి కె.రాము, డిప్యూటీ తహశీల్దార్ ఆర్.మధు, సిబ్బంది ఉన్నారు.

30 నుంచి ఆరోగ్య సురక్ష క్యాంపులు

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించిందని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. మండలంలోని అల్లినగరం గ్రామ సచివాలయంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయోగాత్మక వైద్య శిబిరంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని, ఈనెల 30వ తేదీ నుంచి పకడ్బందీగా ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 15 నుంచి ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించే క్యాంపెయిన్ సాగుతోందన్నారు. ఎఎన్‌ఎం, సిహెచ్‌ఒ, ఆశా వర్కర్, వాలంటీర్లు రెండు బ్యాచ్‌లుగా వారి పరిధిలోని ఇళ్లకు వెళ్లి అక్కడే ఏడు రకాల పరీక్షలు చేసి ఆరోగ్య వివరాల నివేదికలను మొబైల్ యాప్‌లో నమోదు చేస్తారని చెప్పారు. పరీక్షల నివేదికలు వైద్య శిబిరాలు నిర్వహించే నాటికి వైద్యులకు అందుబాటులో ఉండేలా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాలకు మూడు రోజుల ముందు వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు కలిసి గృహ సందర్శన చేసి ప్రజలకు వైద్య శిబిరం వివరాలు తెలపాలన్నారు. జిల్లా, మండల, మున్సిపాల్టీ వారీగా అధికారులు అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేసి ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటుతో ఒక ఆరోగ్య కార్యకర్త వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన ప్రజలకు రిజిస్ట్రేషన్ మొదలు ఒపి చీటీ అందజేయడం, సంబంధిత డాక్టర్ రూమ్ చూపడం మందులు తీసుకుని వెళ్లే వరకు సహకారం అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

నేరాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పలాస, సోంపేట

నేరాల నివారణకు చర్యలు చేపట్టాలని ఎస్‌పి జి.ఆర్ రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కాశీబుగ్గ డిఎస్‌పి కార్యాలయం, సోంపేట సర్కిల్ కార్యాలయాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. సోంపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఎస్‌పి జి.ఆర్ రాధిక ఆవిష్కరించారు. కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజూ నమోదయ్యే కేసుల వివరాలను నమోదు చేయాలన్నారు. కార్యాలయ రికార్డులను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించాలని చెప్పారు. కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో అనేక అసాంఘిక చర్యలకు అవకాశాలున్నాయని, వాటిపై సిబ్బంది దృష్టిసారించాలన్నారు. ఒడిశా సరిహద్దు సమీపంలో ఉండడంతో నేరాలు పెరిగే ఆస్కారముందన్నారు. గుట్కా, ఖైనీ, గంజాయి దిగుమతులపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సైబర్ నేరాలు, చైన్ స్నాచింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆమె వెంట డిఎస్‌పి నాగేశ్వర్ రెడ్డి, సిఐ శంకరరావు, రవిప్రసాద్, ఎస్‌ఐ హైమావతి, సిబ్బంది ఉన్నారు.

సోంపేట : అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్‌పి రాధిక

ఎంపానల్ ఆస్పత్రిగా మెడికవర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో ఎంపానల్‌మెంట్ ఆస్పత్రిగా మెడికవర్‌ను గుర్తించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆర్మీ బ్రిగేడియర్ జితేంద్రసింగ్ తెలిపారు. డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, ఎక్స్ సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్స్ (ఇసిహెచ్‌ఎస్) బ్రిగేడియర్ జితేంద్రసింగ్, లెఫ్టినెంట్ కల్నల్ రాజశ్రీకర్ జిల్లా కేంద్రంలోని ఇసిహెచ్‌ఎస్ పాలిక్లినిక్‌ను మంగళవారం సందర్శించారు. స్థానిక పాలిక్లినిక్ అధికారి, విశ్రాంత కల్నల్ ఎం.నారాయణరావు ఇక్కడ అందిస్తున్న సేవలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పాలిక్లినిక్‌ను టైప్-డి నుంచి సికి అప్‌గ్రేడ్ చేయాలని, ఇంటిగ్రేటెడ్ సైనిక భవన్‌కు మంజూరైన భూమిలో ఇసిహెచ్‌ఎస్ భవన నిర్మాణానికి చొరవ చూపాలని కోరారు. పలాసలోని హాస్పిటల్ ఎంపానల్‌మెంట్‌కు వెసులుబాటు ఇవ్వాలన్నారు. మాజీ సైనికుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు కె.పూర్ణచంద్రరావు పాలిక్లినిక్‌లో సమస్యలను వివరించారు. విశాఖపట్నం కళ్యాణి ఆస్పత్రి నుంచి రావాల్సిన మందుల్లో 40 శాతం మాత్రమే ఇస్తుండడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్‌ని నియమించాలని విజ్ఞప్తి చేశారు. అంబులెన్స్ సేవలు ఎంపానల్‌మెంట్ ఆస్పత్రికి ఇప్పించాలని కోరగా, వెంటనే ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఎంపానల్‌మెంట్ ఆస్పత్రి జెమ్స్‌ను సందర్శించి అక్కడ సదుపాయాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ సైనికుల సమాఖ్య మహిళా కార్యదర్శి పి.పద్మావతి, సంయుక్త కార్యదర్శి పైడి మురళీధరరావు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE VIZIANAGARAM
I.A.No.1047/2022 in O.S.No.97/2022

To,
Between:
Nethula Sudharani ...Petitioner/Plaintiff
And:
Pudari Mamatha
....Respondents/Defendants
To,
2. Sri Etcherla Ravikumar Naidu S/o Satyam, aged 44 years, Hindu, resident of Vallabharaopeta Village, Ranasthalam Mandal, Srikakulam District.

NOTICE

Please take notice that above matter stands posted to **17-10-2023** for appearance of the 2nd Respondent/ 2nd Defendant and she should appear before the above Court on that day in person or through an Advocate and if they fails to appear on that day at **10-30 A.M.,** the matter will be heard and decide exparte.
As per the orders of the Honorable Court.

V.G.SANTOSH,
Advocate,
VIZIANAGARAM.
Cell: 9885001439

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDG AT SRIKAKULAM
I.P. 19/2023

Between: **Seepana Ramanamurthy**
--Petitioner
And: **Kinthali Ramanayya and 10 Others**
--Respondents
To,
R-1. Kinthali Ramanayya, S/o Narayanappadu, aged about 70 years, cultivation, R/o Borrampeta village, L.N.Peta mandal, Srikakulam District.
R-2. Kuna Satyanarayana, S/o Adinarayana, aged about 68 years, Rtd., Teacher, R/o Borrampeta village, L.N.Peta mandal, Srikakulam District.
R-3. Tonangi Laxmanarao, S/o Appanna, aged about 40 years, Private employee, R/o Devadi village, Narasannapeta mandal in Srikakulam District.
R-4. Pathivada Ramakrishna, S/o Ramanna, aged about 52 years, Private Employee, R/o Podugu Narayanamma colony, Narayana School of Nursing Road, Srikakulam Town in Srikakulam District.
R-5. Kommu Siva Sankar, S/o not known, aged about 48 years, Electrical Line- man R/o Baggusarojininamm Hospital road, Court Back side, Srikakulam Town in Srikakulam District.
R-6. Vysyaraju Srinivasaraju, S/o not known, aged about 45 years, employee, R/o Venkatadri road, Govinda Nagar, Srikakulam Town in Srikakulam District.
R-7. Narayanasetti Dileep kumar, S/o not known, aged about 47 years, private employee, R/o Water bottle indusrty, Navabharath junction, Etcherla, Srikakulam District.
R-8. Mandla Narayanamurthy, S/o Paparao, aged about 80 years, R/o House No. 232, APHB Colony, Srikakulam Town in Srikakulam District.
R-9. Sanapala Ramana murthy, S/o unknown, aged about 43 years, employee, R/o Seepannadupeta village, Last line, Srikakulam Mandal in Srikakulam District.
R-10. Pudivalasa Ganesh, S/o Dalayya, aged about 42 years, private employee, R/o Thota Junction, Arasavelli, Near welding shop, Srikakulam Town in Srikakulam District.
R-11. Jami Sateesh, S/o not known, aged about 45 years, business, R/o House No. 158, Muddada Chinnababu Hospital Road, Srikakulam Town in Srikakulam District.

Take notice that the insolvency petition filed by the above named petitioner is posted for hearing at **10.30 AM., on 05-10-2023** before the Honourable Senior Civil Judge Court, Srikakulam, and if you wasn't to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to show cause matter will be decided in your absence and expert.

A. SANDHYARANI
H.ATCHINNAIDU,
ADVOCATES, SRIKAKULAM.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE SRIKAKULAM.
I.A.734/2022 IN O.S.197/2020

Between: **Pinninti Suribabu Naidu @ Suri Babu** --Petitioner-Plaintiff
And: **Kaja Satyavathi (died) & others**
--Respondents-Defendants
To,**R- 6. Kaja Appadu Dora,** S/o. late Tata, Hindu, aged 65 years, Cultivation,residing at Pydibheemavaram village, Ranasthalam Mandal, Srikakulam District.

పై నెంబరు దావాలో **I.A.734/2022 IN O.S.197/2020**లో 6వ ప్రతివాది వారసులై ఉన్నారు. మీకు నోటీసు సర్వీస్‌గానందున పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం **తేది 04-10-2023న వాయిదా యున్నది.** గనుక సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటు ద్వారా గాని కోర్టుకు పై **తేదీన ఉదయం 10.30** పగలు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరుచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించమగునని యింద మూలంగా తెలియచేయడమైనది.

(As per court order)

కంచరాపు వెంకటరమణ
న్యాయవాది, శ్రీకాకుళం,
సెల్: 9391380955.

IN THE HONOURABLE COURT OF THE 4TH ADDITONAL DISTRICT JUDGE CUM- SC & ST COURT AT SRIKAKULAM.
A.S. 93/2018

Between: **Mantri Suramma and another**
--Appellants/Plaintiffs.
And: - **Mantri Jogulu and another**
--Respondents/ Defendants.
R.2) Mamidi Tirumala Rao, Father's Name Not Known, Hindu, Age 42 years, Real Estate Business, Plot No. 11, Sri Ramakanth Nilayam, Visakha-A Colony, Srikakulam town and District.

పై కోర్టులో అప్పిల్లెంట్లు-వాదులు పై నెంబర్ అప్పీలు దాఖలు చేయగా సదరు అప్పీలులో మీరు 2వ రెస్పాండెంట్/ప్రతివాది అయినందున మీయొక్క నోటీసు నిమిత్తం **తే 10-10-2023 దీ పై కోర్టు వారు వాయిదా వేసినారు.** కావున పై తేది నాడు **ఉదయం 10-30 గం॥ కు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయం గాని వకీలు ద్వార గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలియపరుచు కొనవలెను. లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించడమగునని ఇందుములముగ తెలియ పరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఆర్డర్ మేరకు //

యన్.వి.శేషగిరి రావు
న్యాయవాది, శ్రీకాకుళం,
సెల్: 9440069414.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT AMADALAVALASA.
IA.NO. 116/2023 IN O.S.NO. 77/2017

Between:-
Paikam Janakamma & 2 others
--Petitioners/ Defendants
And:- **Masapu Anupam Kumar**
--Respondent/ Plaintiff
To,
Masapu Anupam Kumar S/o Bhaskara Rao, aged 40 years, Hindu, R/at Door No.3-1-24, Moduguvalasa Vil, Laxminaruspeta Mandal, Srikakulam District.

పై నెంబరు దావాలో **I.A.116/2023 IN O.S.77/2017**లో డాక్యుమెంట్ ఫిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తేది 11-10-2023న వాయిదా యున్నది.** గనుక సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని కోర్టుకు పై **తేదీన ఉదయం 10.30** పగలు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరుచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించమగునని యిందు మూలంగా తెలియచేయడమైనది.

GEDALA SURYAM
VADAVALASA RAJESWARA RAO
ADVOCATES,
AMADALAVALSA.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
IA. No.14/2023 IN HMOP 133/2021

Between: Koda Harika
--Petitioner/respondent.
And: Koda Aruna Kumar.
--Respondent/petitioner.
To,
Koda Aruna Kumar, S/o Tatha Rao, aged 30 years, Hindu, residing at Rajarampuram village, Ampalam post, Polaki mandal, Srikakulam District.

పై నెంబరు ఫిటిషన్‌లో **IA No 14/2023 IN HMOP 133/2021**లో ఫిటిషన్ దాఖలు చేసినందున మీకు నోటీసు నిమిత్తం **తే 18-10-2023 దీన** వాయిదా పై కోర్టులో అయివున్నది. ఇందు విషయమై మీకు గల ఆక్షేపనలును పై **తేది 18-10-2023 న** పై కోర్టులో **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపనలను తెలియజేయవలెయును లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించడమగునని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

యల్. లక్ష్మీ
జి. మల్లేశ్వరరావు
న్యాయవాదులు, శ్రీకాకుళం.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు చింత సిద్ధు, తేనెల నీలిమాదవ్ నాయుడులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బి.ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.రాములు తెలిపారు. జిల్లాస్థాయిలో జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో అండర్-14 విభాగంలో కబడ్డీలో చింత సిద్ధు, ఖోఖో పోటీల్లో నీలిమాధవ్ నాయుడు ప్రతిభను కనపబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులు

హైజంప్ చేస్తున్న క్రీడాకారుడు

జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి- టెక్కలి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలకు సంబంధించి టెక్కలి నియోజకవర్గ స్థాయి క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ మంగళవారం సందడి వాతావరణం మధ్య జరిగింది. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ ఎంపికల్లో టెక్కలి, నందిగాం, కొటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల నుంచి సుమారు 290 మంది బాల బాలికలు పాల్గొన్నారు. అండర్- 14, 17 విభాగం నుంచి బాలబాలికల ఎంపికలు జరిగాయి. లాంగ్‌జంప్, త్రోస్, హైజంప్, షాట్‌పుట్, జావిలిన్ త్రో, డిస్కస్‌త్రో అథ్లెటిక్స్ క్రీడలకు ఎంపికలు చేపట్టారు. ఎంపికైన జట్టు జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాడాన నారాయణరావు తెలిపారు. ఈ ఎంపికల్లో వ్యాయామ ఉపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, రామిరెడ్డి, లక్ష్మణ రాజా, ఆదిశేషు, పంగ తిరుపతిరావు, శైలజ, సునీత పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్‌కు క్రీడలు దోహదం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఉజ్వల భవిష్యత్‌కు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పీడీ, పిఇటిల సంఘం జిల్లా గౌరవ సలహాదారు పి.సుందరరావు అన్నారు. నగరంలోని టౌన్ హాల్‌లో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన జిల్లాస్థాయి తైక్వాండో, ఫెన్సింగ్ పోటీలను మంగళవారం ప్రారంభించారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బి.వి.రమణ, పీడీ, పిఇటిల అసోయేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.వి.రమణ, కార్యదర్శి సాంబమూర్తి పర్యవేక్షణలో అండర్-14,17 విభాగాల్లో ఈ పోటీలను నిర్వహించారు. అనంతరం సుందరరావు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన అన్ని క్రీడలకు సంబంధించిన జిల్లాస్థాయి పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభా పాఠవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తైక్వాండో శ్రీను, ఫెన్సింగ్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు జి.ప్రసాద్, సంపతిరావు నాయుడు, దళిత సంఘాల జెఎసి నేత కంఠవేణు, నిర్మల్ కృష్ణ, డి.భవాని, డి.యశోద, వై.ధనలక్ష్మి, బి.పుష్పలత, అనితశ్రీ, పి.కృష్ణకుమారి, భాగ్యలక్ష్మి, పద్మ, కోచ్‌లు గౌతమ్, లక్ష్మణ్, టెక్కలి శేఖర్, నవీన్, జోగిపాటి వంశీ, రాహుల్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఐతమ్ కళాశాల విద్యార్థులు

'ఐతమ్' ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యాన వాలంటీర్లు మంగళవారం చైతన్య ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛతాహీ సేవా అంశాలపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించినట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. జాతీయ ఎన్‌ఎస్‌ఎస్ డే సందర్భంగా ఆది, సోమవారాల్లో విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్‌పై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమాల్లో సొసైటీ డైరెక్టర్ టి.నాగేషు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ డాక్టర్ బి.బలరాం, ఎస్సిసి ఆఫీషర్ టి.మురళీమోహన్, ఎన్‌ఎస్‌ఎస్ తరగతి కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న సుందరరావు

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

దేశానికి స్వతంత్రం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ దళితులపై, గిరిజనులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతునే ఉన్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరావు సింహాచలం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు తిర్లంగి రామారావులు ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం సాధనకు ఈనెల 29న విజయవాడలో చేపట్టనున్న మహాధర్నా పోస్టర్‌ను నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులు, గిరిజనులు పాల్గొని ఈ మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న సబ్‌ప్లాన్ చట్టాన్ని రద్దు చేసి దళితలకు, గిరిజనులకు తీవ్ర అన్యాయానికి తలపెట్టారన్నారు. 9/77 అసైన్డ్ భూముల చట్టాన్ని సవరించి దళితులకు భూముల నుంచి దూరం చేసి భూస్వాములకు ద్వారాలు తెరుస్తుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధిక చట్టాన్ని నీరుగారుస్తున్న 41 సిఆర్‌పిసి యాక్టును రద్దు చేయాలన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను సిఫార్సులను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో అలికాన శ్రీను, తిర్లంగి ప్రసాద్, రాకోటి హేమంత్ పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాశక్తి- సోంపేట

సోంపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఎపి రైతు సంఘం మామిడిపల్లి గ్రామ కమిటీ సభ్యులు అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం మామిడిపల్లి సచివాలయ కార్యదర్శికి రైతు సంఘం నాయకులు తెప్పల పాపారావు, కర్రి సింహాచలం, రామారావు వినతిపత్రాన్ని అందజేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సోంపేటను కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. అలాగే రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలన్నారు. ఉపాధి పనులను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల వినూత్న నిరసన

ఆమదాలవలస : జల దీక్ష చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- జిల్లా విలేకరుల యంత్రాంగం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రిమాండ్‌కు నిరసనగా జిల్లా తెలుగు మహిళా అధ్యక్షులు తమ్మినేని సుజాత, జనసేన కార్యకర్తలు మంగళవారం జలదీక్ష చేపట్టారు. ఆమదాలవలస మండలం ముద్దాడపేట వద్ద నాగావళి నదిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జగన్మోహన్‌రెడ్డి బయపడి తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో తమ్మినేని అప్పలనాయుడు, తమ్మినేని అమర్నాథ్, దుప్పల రమణ, చిగురుపల్లి కోటినాయుడు, కె.చంటి, తమ్మినేని కృష్ణ, జనసేన నాయకులు వీరగొట్టపు బాలమురళి, మురపాక రాజశేఖర్ పాల్గొన్నారు.

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసినంత మాత్రాన టిడిపి భయపడే పరిస్థితి లేదని ఎమ్మెల్యే బెందాళం అశోకబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఇచ్ఛాపురం పట్టణంలో 14రోజులుగా రిలే నిరాహారదీక్షలు జరుగుతున్నాయి. కార్యక్రమంలో టిడిపి నేతలు సాలీనా ఢిల్లీ యాదవ్, పత్రి తవిటియ్య, కొండ శంకర్‌రెడ్డి, నందిక జాని, నందిగాం కోటేశ్వరరావు, దక్కత ఢిల్లీరావు, టిడిపి ఐటి ప్రతినిధులు పాల్గొన్నారు..

పలాసలో కళింగ తరగతికి చెందిన టిడిపి నాయకులు మోకాళ్లపై కూర్చొని వినూత్న నిరసన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, మాజీ మంత్రి గౌతు శివాజీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బడ్డ నాగరాజు, భావన దుర్యోధన, తమ్మినేని గంగారాం, దువ్వాడ సంతోష్‌కుమార్, దువ్వాడ శ్రీహర్ష ధనంజేయ, పైల చక్రధర్, హనుమంతు గిరి, బమ్మిడి కర్రయ్య, ధనలక్ష్మి, చిలకమ్మ పాల్గొన్నారు.

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌నూ అరెస్టు చేసి జైల్లో పెట్టి బెయిల్ రాకుండా చేసి ఎన్నికలకు వెళ్లి గెలవాలన్నదే సిఎం జగన్మోహన్‌రెడ్డి వ్యూహమని టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస టిడిపి కార్యాలయం వద్ద మండలానికి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, ఇన్‌ఛార్జిలతో కలిసి రిలే నిరాహారదీక్ష చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తమ్మినేని గీత, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షులు తమ్మినేని సుజాత,

కోటబొమ్మాళి : మానవహారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

దీక్షా శిబిరంలో పోస్టర్‌ను చూపిస్తున్న ఎమ్మెల్యే అశోక్

మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, బొడ్డేపల్లి గౌరీపతిరావు, అన్నెపు భాస్కరరావు, నేతింటి జ్యోతీశ్వరరావు, ఎండ అప్పలనాయుడు పాల్గొన్నారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలో భాగంగా నల్ల బెలూన్లను గాలిలో ఎగురవేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, పి.ఎం.జె.బాబు, తోణంగి వెంకన్న యాదవ్, కొమర కమల, కవ్వాడి సుశీల, సీపాన రమ, ఎస్.వి.రమణ మాదిగ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి టిడిపి కార్యాలయం వద్ద నిరసన దీక్షలో భాగంగా మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపిపిలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, మట్ట సుందరమ్మ, టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషు, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, టెక్కలి మండల మహిళా అధ్యక్షులు మెండ దమయంతి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

టెక్కలి : టెక్కలి నియోజకవర్గం పరిధిలోని టెక్కలి, కొటబొమ్మాళి, నందిగాం, సంతబొమ్మాళి మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను రేషనలైజేషన్ చేస్తున్నామని సబ్ కలెక్టర్ నూరల్ కమర్ తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ కేంద్రాలను రేషనలైజేషన్ చేయనున్నామని, ఈ నేపథ్యంలో ఒక పోలింగ్ కేంద్రాలు తగ్గుతుందని అన్నారు. ఇప్పటికీ నియోజకవర్గంలో 316 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. నందిగాం మండలం పోలవరంలోని పోలింగ్ కేంద్రం మరమ్మతులకు గురైందని, పక్కన ఉన్న బెజ్జిపల్లి కేంద్రానికి మార్చనున్నామని తెలిపారు. కోటబొమ్మాళి మమడలం వాండ్రాడలోని పోలింగ్ కేంద్రం సమీపంలో ఉన్న సచివాలయంలోకి మార్చనున్నామని చెప్పారు. టెక్కలి పట్టణంలో కొన్ని పోలింగ్ కేంద్రాలు మరమ్మతులకు గురైన కారణంగా వాటినీ సమీపంలోని కేంద్రాలకు మార్చుతున్నట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయా పార్టీల రాజకీయ పార్టీ నాయకులు గమనించాలన్నారు. సమావేశంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి, వైసిపి ఎంపిపి ప్రతినిధి ఆట్ల రాహుల్‌కుమార్, సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు, బగాది హరి, బూరె నరేంద్ర, పీత రమణబాబు పాల్గొన్నారు.

పొదుపు నిల్వలు వినియోగించుకోవాలి

డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని స్వయం శక్తి సంఘాలు సభ్యులు పొదుపు నిల్వలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి.విద్యాసాగర్ సూచించారు. పట్టణంలోని మండల మహిళా సమాఖ్యలో అధ్యక్షులు తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన సిబ్బందితో మంగళవారం సమీక్షించారు. సమావేశానికి హాజరుకాని సిబ్బందిపై ఆరా తీశారు. సెలవు పెట్టడానికి గల కారణాలను ఎపిఎంను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంత నిధులు ఉంటుండగా బ్యాంకు రుణాలు ఎందుకు వాడుతున్నారని విఒఎలను ప్రశ్నించారు. గ్రామీణ వికాస్ బ్యాంకు కృష్ణాపురం పరిధిలోని స్వయం శక్తి సంఘాలు అతితక్కువ ఇంటర్నల్ లెండింగ్ ఉండడానికి కారణం ఏమిటని ఎపిఎం పైడి కూర్మారావును అడిగి తెలుసుకున్నారు. సొంత నిధులను శత శాతం వినియోగించుకున్న తర్వాతే స్త్రీనిధి రుణాలను వాడుకోవాలని సూచించారు. మైక్రో క్రెడిట్ ప్లాన్ తయారు చేసుకొని కేవలం ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే బ్యాంకు రుణాలు పొందాలని తెలిపారు. తీసుకున్న అన్ని రుణాలూ కచ్చితంగా రీపేమెంట్ ఉండాలని ఏరియా కో-ఆర్డినేటర్ పి.రవికుమార్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య సిబ్బంది క్లస్టర్ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్

గోరింటలో భూ సర్వే

ప్రజాశక్తి- పొందూరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వైఎస్ఆర్ సమగ్ర భూసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెసిఎస్ బాడాన వెంకట కృష్ణారావు పేర్కొన్నారు. మండలం గోరంటలో మంగళవారం వైఎస్ఆర్ సమగ్ర భూ సర్వే కార్యక్రమం ప్రారంభించారు. సందర్భంగా గ్రామంలో డ్రోన్ కెమెరా ఎగురవేసి పలు భూముల సర్వేను చేపట్టారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కె.రాజారావు, విఆర్‌ఒలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

డ్రోన్‌తో భూ సర్వే చేపడుతున్న అధికారులు

అక్టోబరు నెలాఖరుకు టిడ్కో ఇళ్లు

టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న రాజ్యలక్ష్మి

ఇచ్ఛాపురం: అక్టోబరు నెలాఖరుకు లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అమీన్‌సాహెబ్‌పేటలో రోడ్డుకు ఆనుకుని ఉన్న టిడ్కో ఇళ్లను కమిషనర్ రమేష్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. 300 చదరపు అడుగుల ఇళ్లకు సంబంధించి 144 మంది లబ్ధిదారులకు గాను, 137 మందికి రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న ఏడుగురు లబ్ధిదారులు మృతి చెందడం, మైగ్రేషన్ వంటి కారణాలతో రిజిస్ట్రేషన్ పూర్తి కాలేదని కమిషనర్ ఆమెకు వివరించారు. 430 చదరపు అడుగుల ఇళ్లకు సంబంధించి 48 లబ్ధిదారులకు గాను, 21 మందికి బ్యాంకు లోన్ మంజూరు అయ్యాయని, మిగతా 27 మందికి బ్యాంకు లోన్ ప్రాసెస్‌లో ఉన్నాయని మెప్మా సిఎంఎం జానకిరావు తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్ కాంట్రాక్టర్ రమేష్‌తో మాట్లాడారు. విద్యుత్ సరఫరా, రోడ్ల నిర్మాణం, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాల న్నారు. లబ్ధిదారులకు వచ్చే నెల అక్టోబరు చివరి వారానికి ఇళ్లు అప్పగించాలని ఆదేశించారు. ఎపి టిడ్కో సిఎల్‌టిసి జగన్, కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్, చాట్ల తిరుపతి, సాలీనా బాలాజీ, మెప్మా సిఒ బాలరాజు పాల్గొన్నారు.

క్లాప్ క్లీన్ మిత్రలే ఆరోగ్య రక్షకులు

ప్రజాశక్తి- బూర్జ

పంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాల్లో పనిచేస్తున్న క్లాప్ క్లీన్ మిత్రలే మన అందరి ఆరోగ్య రక్షకులని జెడ్‌పిటిసి బెజ్జిపురం రామారావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో స్కావెంజర్లుగా పనిచేస్తున్న క్లాప్ క్లీన్ మిత్రులతో ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, అధికారులు సామూహికంగా కాఫీలు తాగారు. అనంతరం వారందరికీ సన్మానం చేశారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల కాలంగా గ్రామాల్లో చెత్తను తొలగించకపోవడంతో గ్రామీణ ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి స్పందించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉద్దేశంతో గ్రామాల్లో పేరుకుపోయిన తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామాలకు దూరంలో ఉన్న ప్రాంతాల్లో చెత్తను డంపింగ్ చేయడం కోసం వీరిని నియమించారన్నారు. వీరంతా అంకితభావంతో పనిచేసి చెత్తను దూరంగా డంపింగ్ చేసి పరిశుభ్రంగా చేసి ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఇటువంటి వారికి చిన్న చూపు చూడకూడదని అందరితో సమానంగా చూస్తూ వారి శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి గోపాలబాల, ఎంపిడిఒ రవీంద్రబాబు, తహశీల్దార్ ఎస్.రమణారావు, డిపిఆర్‌సి రిసోర్స్ పర్సన్ శాంతికుమారి, ఇఒపిఆర్‌డి విజయలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కాఫీ విత్ క్లాప్‌మిత్ర కార్యక్రమం కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ చెత్త నుంచి సంపద సేకరణ కేంద్రం వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ, సర్పంచ్ కాళ్ల సంజీవరావులు పారిశుధ్య కార్మికులను సన్మానించారు. వాళ్లతో కలిపి కాఫీ తాగుతూ వాళ్లకు ప్రేరణ కలిగించి, ప్రోత్సహించారు. అనంతరం కార్మికులు సేఫ్టి జ్యాకెట్లు, గ్లౌజులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.


కోటబొమ్మాళి : కార్మికులతో కలిసి కాఫీ తాగుతున్న రమణ

అభినందిస్తున్న జోహార్ ఖాన్

విద్యార్థికి అభినందనలు

ఇచ్ఛాపురం : స్థానిక జ్ఞానభారతి పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థి సాయిజగదీష్ రాష్ట్రస్థాయి యోగా టోర్నమెంట్‌కు ఎంపికయ్యాడు. శ్రీకాకుళంలో ఈ నెల 27 నుంచి జరుగునున్న యోగా టోర్నమెంట్‌కు ఎంపకయ్యాడు. ఈ సందర్భంగా జ్ఞానభారతి కార్యదర్శి జోహార్‌ఖాన్ సాయిజగదీష్ రాష్ట్రస్థాయిలోనూ విజేత కావాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ.బి.పండ, ఎఒ ప్రేమ్ సర్తాజ్ ఖాన్, మేనేజర్ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న నారాయణరావు

టిపిఎం స్కూల్‌లో యువ క్లబ్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కంచుకుని మంగళవారం నగరంలోని టిపిఎం స్కూల్లో విద్యార్థులతో యువ క్లబ్‌ను మంగళవారం ప్రారంభించారు. పర్యాటక జిల్లా అధికారి నారాయణరావు పాల్గొని పర్యాటక స్థలాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు నీరజ, గాయత్రి, ఇంటెక్ పూర్వ కన్వీనర్ రాధాప్రసాద్ పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ శ్రీకాంత్

ఫైలేరియా కిట్లు పంపిణీ

జలుమూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని 80 మంది ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు పిహెచ్‌సి వైద్యాధికారి టి.శ్రీకాంత్ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధిగ్రస్తుల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కిట్లలో ఉన్న సబ్బు, జగ్గు, సబ్బు, ఆయింట్మెంట్, టవల్ వినియోగించుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ పద్మావతి, పిహెచ్‌ఎన్ రాజ్యలక్ష్మి, హెచ్‌ఎస్ చిన్నరాజులు, హెచ్.వి.లలితాంబ, ఫార్మాసిస్టు చిన్నబాబు పాల్గొన్నారు.

పౌష్టికాహార ప్రాముఖ్యతను గుర్తించాలి

ప్రజాశక్తి- పొందూరు

పిల్లల్లో రక్తహీనత నివారణలో పౌష్టికాహార ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలు గుర్తించాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ అన్నమ్మ పేర్కొన్నారు. మండలం బురిడి కంచరాంలో మంగళవారం పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు పోషణ లోపం బారిన పడకుండా ఎటువంటి ఆహారాలు, విటమిన్లు, అందజేయాలన్నది వివరించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌సి ఉషారాణి, ఎఎన్‌ఎం రాజేశ్వరి, మహిళా కానిస్టేబుల్ భార్గవి, అంగన్వాడీ కార్యకర్తలు పద్మ, పార్వతి, పైడితల్లి, ఆశలు పాల్గొన్నారు.

క్రైమ్ కార్నర్

సురేష్ మృతదేహం (సురేష్ ఫైల్)

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి- పలాస

మండలంలోని సున్నాడకు చెందిన కుమ్మరి సురేష్ (26) మంగళ వారం ఉదయం విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సున్నాడ కొత్త వీధిలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు కమిటీ సభ్యులు, మృతుడు సురేష్‌తో కుమ్మరి ఆదినారాయణ, కుమ్మరి నారాయణ, కుమ్మరి వేణు, జి.గణేష్‌లు ఇనుప ట్రాలీ రిక్షాపై మైక్‌లు పెట్టి మౌత్‌లో ప్రచారం చేస్తున్నారు. ఇందులో గ్రామ పురవీధుల్లో తిరిగి ఇంటింటికీ వెళ్లి బియ్యాన్ని సేకరిస్తున్నారు. కూడళ్ల వద్ద తెలిసిన వారి ఇంటికి విద్యుత్ లైన్ ఇచ్చి ప్రచారం చేస్తున్నారు. ఇంతలో ఓ ఇంటి వద్ద పెట్టేసరికి విద్యుత్ వైర్ ఇనుప ట్రాలీ రిక్షాకు తగిలింది. దీంతో రిక్షా వద్ద ఉన్న అంత మందికీ విద్యుత్ షాక్‌కు గురయ్యారు. సురేష్ కాళ్లకు చెప్పులు లేకపోవడంతో షాక్ గురై కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడి ప్రమాద స్థలంలోనే మృత్యువాత పడ్డాడు. మిగతా వారు చెప్పులు వేసుకోవడంతో ప్రమాదం నుంచి బయపడ్డాడు. మృతుడు రేషన్ బియ్యం పంపిణీ వాహనంలో హెల్పర్‌గా చేస్తున్నారు. మృతుడికి తల్లిదండ్రులు హేమలత, సింహాద్రి ఉన్నారు. కుటుంబాన్ని పోషిస్తాడు అనుకున్న తరుణంలో మృతి చెందడంతో అనాథలమయ్యాయని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు పలువురిని కంట తడి పెట్టించింది. దీంతో వీధిలో విషాద ఛాయలు అలుమున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాశీబుగ్గ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి- జలుమూరు

కూలి పనులకు వెళ్తు రైల్వే ట్రాక్ దాటుతుండగా గుర్తు తెలియని ట్రైన్ ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. జిఆర్‌పి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని జోనంకి పంచాయతీ పరిధి గంగాధరపేట కాలనీకి చెందిన ముద్దాడ అప్పన్న(38) మంగళవారం ఉదయం కూలి పనులకు బయలుదేరి వెళ్లాడు. తిలారు రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వేట్రాక్ దాటుతుండగా గుర్తుతెలియని ట్రైన్ ఢీకొంది. ఈ ఘటనలో అప్పన్న అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు జిఆర్‌పి పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనాస్థలికి చేరుకొని మతదేహాన్ని పోస్టుమార్టం కోసం శ్రీకాకుళం తరలించారు. మృతునికి భార్య పావని, కుమారులు అనంత్, శ్రీధర్ ఉన్నారు.

భార్గవ రెడ్డితో సెల్ఫీ దిగుతున్న విజయ

ప్రవాసాంధ్రులు సైనికుల్లా పనిచేయాలి

ప్రజాశక్తి- పొందూరు

2024లో జరుగునున్న శాసనసభ ఎన్నికల్లో వైసిపిని భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రవాసాంధ్రులు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డి పిలుపునిచ్చారు. దుబాయ్‌లో జరిగిన వైసిపి ప్రవాసాంధ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో సోషల్ మీడియా పాత్ర అత్యంత కీలకమని మీరంతా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో యుఎఇ కన్వీనర్ సయ్యిద్ అక్రమ్, ముఖ్య సలహాదారు ప్రసన్న సోమిరెడ్డి, శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం రాపాకకు చెందిన కొంచాడ విజయ, ఎపిఎన్‌ఆర్‌టిఎస్ అధ్యక్షులు మేడపాటి వెంకట్, సోషల్ మీడియా అధ్యక్షులు చల్లా మధుసూదనరెడ్డి, కోటిరెడ్డి, ప్రతాప్, కర్ణ పలువురు ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.

చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ మోహన్‌రెడ్డి

చెత్తబుట్టల పంపిణీ

టెక్కలి : గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనంతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం కల్పించే విధంగా గ్రామీణ ప్రాంత ప్రజలు కృషి చేయాలని బొప్పాయిపురం పంచాయతీ సర్పంచ్ గుజ్జు మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చల్లపేటలో చెత్తబుట్టలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బుట్టల్లో తడి, పొడి చెత్తలను వేర్వేరుగా అందజేయాలన్నారు. వీటిని ఉదయం వచ్చే వాహనదారులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీరాములు, త్రినాథరావు, వాలంటీరు శ్యామలరావు, రామారావు, బాబూరావు, మోహనరావు పాల్గొన్నారు.

'విశాఖ'లో క్విజ్ పోటీలు

శ్రీకాకుళం : నగరంలోని బ్యాంకర్స్ కాలనీలో ఉన్న సాయిప్రియదర్శిని ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న విశాఖ స్కూల్లో మంగళవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. వినాయకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ పోటీలను నిర్వహించినట్లు స్కూల్ చైర్మన్ డాక్టర్ కె.మధుసూదన్ తెలిపారు. క్విజ్ పోటీలతో పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రామారావు పాల్గొన్నారు.

బహుమతిని అందజేస్తున్న మధుసూదన్

రోడ్డు పైన నిలిచిన వర్షపునీరు

అభివృద్ధికి నోచుకోని పారిశ్రామికవాడ

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణ శివారున ఉన్న పారిశ్రామిక వాడలో సమస్యలు తరచూ స్వాగతం పలుకుతున్నాయి. కానీ, పారిశ్రామిక అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదని పలువురు వాపోతున్నారు. గతంలో పారిశ్రామిక వాడలో ప్రభుత్వం నిధులు వెచ్చించి కాలువలు, రహదారులు నిర్మాణం చేపట్టింది. అప్పట్లో పనుల్లో నాణ్యత లోపించిందని విమర్శలు వెల్లువెత్తాయి. కాలువల గుండా వెళ్లాల్సిన మురుగు, వర్షపు నీరు కాలువల్లో మట్టి పేరుకుపోవడంతో రహదారిపైన నిలిచి దోమలకు ఆవాసాలుగా మారి పలు రోగాలు, వ్యాధులకు గురిచేస్తుందని పారిశ్రామికవాడలో పనిచేస్తున్న పలువురు కూలీలు వాపోతున్నారు. పారిశ్రామిక వాడలో పలువురు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టడంతో ప్రగతి కుంటుపడి పలు సమస్యలను ఎదుర్కోవాల్సి వందని పలువురు వాపోతున్నారు. పారిశ్రామికవాడలో పలువురు షాపులు ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని అక్కడి వారు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా పారిశ్రామిక అధికారులు పారిశ్రామిక వాడపై దృష్టి సారించి మౌలిక సదుపాయాల మెరుగునకు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

కుట్టుమిషన్ల పంపిణీ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

నిరుపేదలు, ఒంటరి మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు రోటరీ క్లబ్ అధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. స్థానిక రోటరీ కమ్యూనిటీ భవనంలో మంగళవారం 53 మందికి కుట్టు మిషన్లు అందించినట్టు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు యస్. రోహిత్, రాజ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో డిజిఇ ఎం.వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ చేతుల మీదుగా అందించారు. మహిళలు తమ స్వశక్తితో ఉపాధి పొందేందుకు కుట్టు మిషన్లు ఎంతో దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ పి.దినేష్ కుమార్, ప్రొజెక్ట్ ఛైర్మన్ కళ్యాణ చక్రవర్తి, రోటరీ క్లబ్ ప్రతినిధులు కె.రామారావు, డాక్టర్ త్రినాథ్ రెడ్డి, షణ్ముక్, ఎం.జి. రామన్ పాల్గొన్నారు.

బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

బుక్‌లెట్ ఆవిష్కరణ

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలో 'గడప గడపకు మన ప్రభుత్వం దిగ్విజయంగా పూర్తయిందని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఈ నేపథ్యంలో విజయోత్సవ బుక్‌లెట్‌ను సిఎం జగన్ చేతుల మీదుగా అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం ఆవిష్కరింపచేశారు. నియోజకవర్గంలోని వంద గ్రామ సచివాలయాల పరిధిలో 93,047 ఇళ్లను 248 రోజుల్లో సందర్శించారని సిఎంకు వివరించారు. ప్రతిఇంటా ఆనందం కనిపించిందని తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

కోటబొమ్మాళి: తమకు చెందిన డి పట్టా భూములను ఆక్రమించి కొంతమంది అక్రమంగా సాగు చేస్తున్నారని, వారి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఎత్తురాళ్లపాడు దళిత రైతు తోట గారయ్య కోరారు. ఈ మేరకు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి ఆధ్వర్యాన ఎస్ఐ షేక్‌మహ్మద్ అలీని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌సి కాలనీకి చెందిన తోట గారయ్య, అతని తండ్రి లత్సయ్యకు ప్రభుత్వం గతంలో మిగులు భూములకు డి పట్టాలు అందించిందని అన్నారు. అనంతరం ఖాతా నెంబరు 38 పేరిట పట్టాదారు పాసు పుస్తకం, టైటిల్ డీడ్ మంజూరు చేశారని తెలిపారు. తన తండ్రి తోట లచ్చయ్య మృతి తరువాత ఆ భూములను తామే సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నానని పిర్యాదులో తెలిపారు. 2015లో నా ఆరోగ్యం బాగోలేక

ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న గోపి

పోవడంతో మూడేళ్ల పాటు వైద్యం కోసం అప్పులు చేశానని, ఆ అప్పులు తీర్చలేక కుటుంబంతో కలిసి వలసలు వెళ్లిపోయామని అన్నారు. ఇదే అదునుగా డి పట్టా భూములను అయిదేళ్లుగా పేటపాడు, పంతులుపేటకు చెందిన కొంత మంది అక్రమంగా ఆక్రమించుకొని దౌర్జన్యంగా దిగుతున్నారని తెలిపారు. తను న్యాయం చేయాలని కోరారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి

రణస్థలం: అత్యధిక సెంట్రల్ యూనివర్సిటీలు రావడం రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఏ విధంగా బలోపేతమవుతుందో చెప్పడానికి నిదర్శనమని వైసిపి విద్యార్థి విభాగం, జోనల్ ఇన్‌ఛార్జి వడ్డాది పాణికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిఎం జగన్ దేశానికే ఆదర్శంగా విద్యా వ్యవస్థను తీర్చుదిద్దుతున్నారని అన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలను విద్యార్థులకు మరింత చేరువ చేయాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్రంలోనే అనేక ప్రాంతాలకు మంజూరు చేయించిన జగన్‌కే దక్కుతుందన్నారు.

పలుచోట్ల అన్నదానం

రణస్థలం రూరల్: అన్నదానం మహాదానంతో సమానమని బిజెపి విజయనగరం జిల్లా అధ్యక్షులు, ఎచ్చెర్ల నియోజకవర్గం కన్వీనర్ నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని తిరుపతిపాలెం, కొండములగాం గ్రామాల్లో మంగళవారం వినాయక నవరాత్రులు పురస్కరించుకొని సర్పంచ్ ఆకుల రవికుమార్, బిజెపి నాయకులు అడపా సూర్యారావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఎన్ఇఆర్ మాట్లాడారు. పరిసర గ్రామాలకు చెందిన యాత్రికులు పాల్గొన్నారు.

నందిగాం: నందిగాం గణేష్ కాలనీలో వినాయక నవరాత్రుల సందర్భంగా గణేష్ యూత్ ఆధ్వర్యాన భారీ అన్నదానం నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన యాత్రికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాట్లాడుతున్న ఎంపిపి పుష్ప

ఆరోగ్య సురక్షపై శిక్షణ

ఇచ్ఛాపురం: ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి బోర పుష్ప కోరారు. మండలంలోని అరకభద్ర సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఆశా వర్కర్లకు, ఎఎన్ఎంలకు, వాలంటీర్లకు శిక్షణ మంగళవారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాంచన, మాజీ ఎంపిపి మోహనరావు, సర్పంచ్ కె.త్రినాథ్, గంగాధర్, ఎంఎల్‌ఒ సందీప్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

రణస్థలం: మండలంలోని పైడిభీమవరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని నారువ, పరిశాం, పైడిభీమవరం తదితర గ్రామాలకు బుధవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఇఇ భయ్యానాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు చేయనున్న నేపథ్యంలో సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

మెళకువలతో కూడిన బోధన అవసరం

టెక్కలి : పాఠశాలల సముదాయాల ద్వారా ఉపాధ్యాయులు నేర్చుకున్న పాఠశాలలను తరగతి గదిలో విద్యార్థులకు మెళకువలతో కూడిన బోధన అవసరమని ఎంఇఒ దాసుపురం చిన్నారావు అన్నారు. పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, సీతాపురం ఉన్నత పాఠశాలల్లో మంగళవారం గణితం, తెలుగు, భౌతిక, జీవశాస్త్ర విభాగాలపై పాఠశాలల సముదాయాల నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆలోచనా విధానంలో మార్పులు రావాలన్నారు. సాంకేతిక విజ్ఞానం ద్వారా పాఠ్యబోధన జరుగుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు ఆ దిశగా ఆలోచించాలన్నారు. ఉపాధ్యాయులకు సముదాయాలు నిర్వహించారు. కార్యక్రమంలో టెక్కలి, నందిగాం, మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తకాలతో విద్యార్థులు

ఒడియా పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి- కవిటి

మండలం రాజపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒడియా మాధ్యమం విద్యార్థులకు భువనేశ్వర్‌కు చెందిన ఉత్కళ సమ్మేళనం సభ్యులు సంస్కృతం, ఒరియా భాషకు సంబంధించిన పార్య పుస్తకాలు మంగళవారం అందించారు. కార్యక్రమంలో ఒరియా మైనార్టీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ పాడి, ఎంపిటిసి సనపల కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు వైవి రమేష్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఆదినాయుడు

గిరిజన గ్రామాలకు తాగునీరు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

తాగునీటి సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు అన్నారు. మండలంలోని పరశురాంపురం పంచాయతీ పరిధిలో వరహ రాంపురం, పెద్దమడి కాలనీ, హీరాపురం, నందవ, టి.కె.ఆర్.పురం గ్రామాలకు జలజీవన్ పథకంలో భాగంగా ఐదు బోర్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా సర్పంచ్ టి.ప్రసాదరావు అధ్యక్షతన బోర్ల తవ్వకానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బోర్లతో మారుమూల గిరిజన గ్రామాలకు తాగునీటి సమస్య తీరుతుందని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శివాజీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రాలను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- పోలాకి

మండలంలో పిన్నింటిపేట కేంద్రంలో మంగళవారం సత్యసాయి మందిరం వద్ద నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యాన డాక్టర్ వైయస్ఆర్ కంటి వెలుగు పథకం ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆప్తాలమిక్ అధికారి ఆర్. దుర్గా భవాని 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 80 మందికి ఆపరేషన్లకి ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి సాంబశివరావు, సత్యసాయి సేవ సమితి సభ్యులు, శంకర్ ఫౌండేషన్ క్యాంప్ మేనేజర్ ఎన్.అప్పలరాజు, క్యాంపు కోఆర్డినేటర్ ఎం.సాయికుమార్ పాల్గొన్నారు.

అంగన్వాడీల అక్రమ అరెస్టులు తగదు

సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీరామ్మూర్తి

మాట్లాడుతున్న శ్రీరామ్మూర్తి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నిరసన తెలిపే ప్రాథమిక హక్కునూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం హరిస్తూ పోలీస్ రాజ్యం అమలు చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, ప్రజానాట్య మండలి నాయకులు సాలె శ్రీనివాసరావు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని క్రాంతి భవన్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి నిర్వహించిన చలో విజయవాడ కార్యక్రమంలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. అంగన్వాడీలకు నోటీసులు ఇవ్వడం, కేసులు పెడతామని బెదిరించడం, అక్రమంగా నిర్బంధించి అణచివేత చర్యలకు పూనుకోవడం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించడమే అన్నారు. సమావేశంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు డోల శంకరరావు, జిల్లా కార్యదర్శి కొమర భాస్కరరావు పాల్గొన్నారు.

పోటీలకు ఎంపికైన అజయ్

ప్రజాశక్తి- పలాస

రామకృష్ణాపురంలో శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అజయ్ ప్రధాన్ రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల పలాసలో జరిగిన మండల స్థాయి పోటీలలో చురుగ్గా పాల్గొని ఈనెల 25న జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని అండర్-14 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ రామేశ్వరరావు మాట్లాడుతూ స్కూల్‌లో మానవతా విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రీతిచౌదరి, కోచ్ కిరణ్ విద్యార్థిని అభినందించారు.